క్లుప్తంగా

ఆశా వర్కర్ లక్ష్మీమంగను విధుల్లోకి తీసుకోవాలి

టి.నరసాపురం: టి.నరసాపురం పీహెచ్‌సీ పరిధిలోని ఆశా వర్కర్ లక్ష్మీ మంగను విధుల నుంచి తొలగించడంపై గత మూడు రోజులుగా పీహెచ్‌సీ వద్ద ఆశా వర్కర్లు నిర్వహిస్తున్న ఆందోళన శనివారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీ మంగను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ గొడవలకు కారణమై, లైంగిక వేధింపులకు పాల్పడిన నాగబాబు అనే ఉద్యోగిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

జంగారెడ్డిగూడెం: టి.నరసాపురంలో ఉద్యోగం నుంచి తొలగించిన ఆశ వర్కర్ లక్ష్మి మంగను వెంటనే విధుల్లోకి తీసుకోకుంటే జిల్లావ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ, పీవోడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి ఈమని మల్లిక, పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మహర్షి హెచ్చరించారు. శనివారం జంగారెడ్డిగూడెంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

చేపల తరలింపును అడ్డుకున్న అధికారులు

జంగారెడ్డిగూడెం రూరల్: లక్కవరంలో తోపుల చెరువు నుంచి పాటదారుడు చేపలు పట్టుకుని తరలిస్తున్న సమయంలో పంచాయతీ అధికారులు అడ్డుకోవడంతో వివాదం తలెత్తింది. తోపుల చెరువులో మూడేళ్లపాటు చేపలు పట్టుకునేందుకు శ్రీనివాసరెడ్డి వేలం పాట పాడుకున్నాడు. శనివారం చెరువులో చేపలు పట్టి వ్యాన్‌లో తరలిస్తున్న సమయంలో పంచాయతీ కార్యదర్శి పగడం నాగేశ్వరరావు తన సిబ్బందితో వచ్చి అడ్డుకున్నారు. పంచాయతీకి కట్టాల్సిన పాత బకాయి చెల్లించి చేపలను తరలించుకోవాలని కార్యదర్శి సూచించారు. ఇరువురి మధ్య మాటల యుద్ధం పెరిగి వివాదానికి దారితీసింది. లక్కవరం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సర్దుబాటు చేసే చర్యలు చేపట్టారు.

సచివాలయం తనిఖీ

లింగపాలెం: వేములపల్లి సచివాలయాన్ని శనివారం ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ తనిఖీ చేశారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. సచివాలయంలో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించి సచివాలయ ఉద్యోగుల పనితీరుపై ఆరా తీశారు. ధర్మాజీగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా భోగోలు గ్రామ పంచాయతీ కిడ్నీ వ్యాధిగ్రస్తుల పరిస్థితి గురించి వైద్యులను ఆరా తీశారు. మంచినీటి నమూనాలను పరీక్షల నిమిత్తం వెంటనే ల్యాబ్‌కు పంపించాలని సూచించారు.

సీఆర్‌టీ మ్యాథ్స్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): కుకునూరులోని కస్తూరిబా బాలిక విద్యాలయంలో ఖాళీగా ఉన్న సీఆర్టీ మ్యాథ్స్ పోస్టును కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి నిర్ణయించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరానికి గాను ఈ పోస్టుకు అర్హులైన ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థితో భర్తీ చేస్తామన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులను ఏపీకేజీబీవీడాట్ ఏపీసీఎఫ్ఎస్ఎస్‌డాట్ఇన్ వెబ్‌సైట్ ద్వారా సమర్పించాలని సూచించారు. రూ.250 దరఖాస్తు రుసుము చెల్లించి తమ దరఖాస్తులను అక్టోబర్ 10వ తేదీలోగా సమర్పించాలన్నారు.


జిల్లా పోటీలకు బాలికల ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కొయ్యలగూడెం: జిల్లా స్థాయి పోటీలకు తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారని పరింపూడి జెడ్పీ బాలికల హైస్కూల్ హెచ్ఎం ఉమాదేవి శనివారం పేర్కొన్నారు. అండర్–14, అండర్–17 విభాగాలలో నియోజకవర్గస్థాయి పోటీలో నిర్వహించగా అందులో యోగా, చెస్ క్రీడలకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సెలెక్టర్లు ఎంపిక చేశారన్నారు. యోగ విభాగంలో వై.యామినీదేవి, జి.విష్ణుప్రియ, బి.గీత సౌభాగ్య, ఏ.తేజశ్రీ, జి.ప్రసన్న ఎంపికయ్యారన్నారు. చెస్ విభాగంలో ఏ.గౌతమి, ఎం.శ్రీతులసిలక్ష్మి, వీఎస్ఎల్‌డీ భవాని ఎంపికయ్యారన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం

ద్వారకాతిరుమల: జిల్లా స్కూల్ గేమ్స్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో పెదవేగి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో జరిగిన ఆటల పోటీల్లో రామసింగవరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ నందు అండర్–14 విభాగంలో బి.సమంత, ఎస్.కోట సత్తెమ్మ, బి.నాగ చైతన్య విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రసాద్‌ను పాఠశాల హెచ్ఎం జయ శుభాకరరావు, ఎస్ఎంసీ సభ్యులు, సీనియర్ ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ శనివారం అభినందించారు.

కూటమి పాపం ఊరికే పోదు

- పలు ఆలయాల్లో పాప ప్రక్షాళన పూజలు
- బాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని వైఎస్సార్ సీపీ నేతల వేడుకోలు



లింగపాలెం: శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



కొయ్యలగూడెం: నరసన్నపాలెం కనకదుర్గమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, పార్టీ శ్రేణులు



బుట్టాయగూడెం: శివాలయంలో పూజలు చేస్తున్న తెల్లం బాలరాజు, నాయకులు

కొయ్యలగూడెం: చంద్రబాబు నాయుడు పాపం పండే తిరుమల శ్రీవారి పవిత్రతకు భంగం కలిగేలా కుటిల రాజకీయాలకు పాల్పడుతున్నాడని పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ హైకమాండ్ పిలుపుమేరకు శనివారం వై జంక్షన్ కనకదుర్గమ్మ ఆలయం వద్ద పాపప్రక్షాళన కార్యక్రమం బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. వందరోజుల కూటమి పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామినే రాజకీయాలలోకి చంద్రబాబు లాగాడని వినాశ కాలేవిపరీత బుద్ధి బాబుకు పుట్టింది అన్నారు. శ్రీనివాసునితో సమానంగా హిందువులు భావించే తిరుమల లడ్డూను వివాదాస్పదం చేసిన పాపం ఊరికే పోదు అన్నారు. విజయవాడ వరదలు, ఆరు హామీల వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆధ్యాత్మికత అంశాలపై కూటమి దుర్మార్గులు దృష్టి సారించారన్నారు. చంద్రబాబు అంటేనే కల్తీ అని అతని మాటలు నిజం కాదని ప్రజలు భావిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా అర్చకులు లక్ష్మణ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పాప ప్రక్షాళన చేసుకుని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీవారికి క్షమాపణలు తెలుపుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా మోకాళ్లపై నిలబడి నాయకులతో కలసి ప్రార్థనలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గొడ్డటి నాగేశ్వరరావు, దాసరి విష్ణు, గంజిమాల రామారావు, తుమ్మలపల్లి గంగరాజు, మంతెన సోమరాజు, తాడిగడప రామకృష్ణ, మందపాటి రామకృష్ణ, గంటా శ్రీను, చిటికెన శ్రీను, దూలపల్లి కాంతారావు, ఏలేటి చంద్రం, చిటికెన నాగార్జున, కడకట్ల గడ్డియ్య, బి.ప్రేమ్‌కుమార్, పూలపల్లి రవి, జాన్ డేవిడ్ కింగ్, బాలం వెంకటరామయ్య, మట్ట సత్యనారాయణ, జొన్నకూటి పట్టీ, తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో పాప ప్రక్షాళన పూజలు

బుట్టాయగూడెం: సాక్షాత్తూ దేవుడిని అడ్డుపెట్టుకొని చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తీవ్రంగా విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధ్వర్యంలో స్థానిక త్రిపుర సుందరీ సమేత కామేశ్వర స్వామి ఆలయంలో శనివారం బాలరాజు, పార్టీ నాయకులు పాప ప్రక్షాళన పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తిరుమల పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. లడ్డూల్లో నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వు వాడారంటూ అపవాదు వేశారని మండిపడ్డారు. చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు ఆ దేవుడే బుద్ధి చెబుతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, పార్టీ సీనియర్ నాయకులు ఆరేటి సత్యనారాయణ, సర్పంచ్‌లు తెల్లం వెంకాయమ్మ, పొడియం సీత, బన్నే బుచ్చిరాజు, మాల్చి వెంకన్నబాబు, తెల్లం రాముడు, నాయకులు తాళ్లూరి ప్రసాద్, చింతలపూడి వెంకటనారాయణ(బొండుబాబు) తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పూజలు

లింగపాలెం: వైఎస్సార్ సీపీ లింగపాలెం మండల అధ్యక్షుడు కొఠారి మోహన్ ఆధ్వర్యంలో స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుడి మీద కూడా రాజకీయాలు చేయటం మంచి పద్ధతి కాదని, చంద్రబాబుకి మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి, లింగపాలెం సర్పంచ్ తగరం హేమలత, భోగోలు సర్పంచ్ తాడేపల్లి శాంతారావు, ఎంపీటీసీ హేమా ప్రభాకర్ రెడ్డి, పార్టీ మండల ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సుంగా సందీప్, పార్టీ నాయకులు పి.వేమనరెడ్డి, బి.ప్రభాకర్‌రెడ్డి, మోరంపూడి జగన్, కోటగిరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

తలనీలాల సమర్పణ

బుట్టాయగూడెం: చంద్రబాబుకు సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు సోదెం సుధాకర్, కేఆర్‌పురం ఎంపీటీసీ గాలి దుర్గారావు శనివారం తలనీలాలు సమర్పించారు. స్థానిక శివాలయంలో మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో జరిగిన పాప ప్రక్షాళన పూజల్లో పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో పూజలు

బుట్టాయగూడెం: చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ శనివారం జీలుగుమిల్లి జగదాంబ అమ్మవారి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పూజలు చేశారు. అనంతరం జెడ్పీటీసీ మల్లం వసంతరావు, పార్టీ మండల కన్వీనర్ చందా ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు బోదా శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ సోమగాని శ్రీనివాసరావు గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల్లో పాప ప్రక్షాళన పూజలు

చింతలపూడి: స్థానిక ఆంజనేయస్వామి ఆలయం, ద్వారకాతిరుమల దేవాలయాల్లో మాజీ ఏఎంసీ చైర్ పర్సన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షురాలు జగ్గవరపు జానకిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మొలుగుమాటి నీరజ, ఎంపీపీ డా బి రాంబాబు నాయక్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి, రాష్ట్ర యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి కె దినేష్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు ఎం దిలీప్, సర్పంచ్‌లు ఆర్‌వీ రామారావు, కె శివరామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు టి వెంకట్రామిరెడ్డి, త్సల్లాబత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రగడవరం, వెలగలపల్లి, రేచర్ల గ్రామాల్లో..

ప్రగడవరం రామాలయం, వెలగలపల్లి కోదండ రాముల వారి ఆలయంలో వేంకటేశ్వరస్వామి చిత్రపటానికి వైఎస్సార్ సీపీ నాయకులు క్షీరాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా రేచర్ల శివాలయంలో సర్పంచ్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో పూజలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గోలి శరత్‌రెడ్డి, సర్పంచ్ టి భూపతి, ప్రగడవరం ఉప సర్పంచ్ ఎస్ రమేష్‌రెడ్డి, ఎంపీటీసీ విద్యాసాగర్, వార్డు మెంబర్లు, పార్టీ నాయకులు కోటిరెడ్డి, కుమారి, రామ్మోహన్ రెడ్డి, సత్యన్నారాయణరెడ్డి పాల్గొన్నారు.

డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారు

జంగారెడ్డిగూడెం: తన డైవర్షన్ రాజకీయాలకు కలియుగ దైవం వెంకన్నను చంద్రబాబు వాడుకుంటూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని వైఎస్సార్‌సీపీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు అన్నారు. జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరిలో శనివారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్‌లకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పారిజాతగిరికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాదయాత్రగా వెళ్లి కొండ దిగువ నుంచి మెట్ల మార్గంలోని మెట్లకు ముత్తయిదువులతో బొట్లు పెడుతూ, మోకాళ్లపై ఎక్కుతూ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, పోలవరం నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాదరావు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కమిటీ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, వామిశెట్టి హరిబాబు, ఎంపీపీ కొదమ జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవీఆర్‌చౌదరి, రాష్ట్ర మహిళా కార్యదర్శి కాసర తులసీ రెడ్డి, వైస్ చైర్మన్ ముప్పిడి అంజి, మేడవరపు విద్యాసాగర్, జిల్లా కార్యదర్శి మప్పిడి శ్రీను, బత్తిన చిన్న తదితరులు పాల్గొన్నారు.

వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే ఆరోపణలు

టి.నరసాపురం: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికే చంద్రబాబు దిగజారుడు రాజకీయం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీను రాజు నాయకులు వాసిరెడ్డి మధు విమర్శించారు. మండలకన్వీనర్ శ్రీనురాజు ఆధ్వర్యంలో శనివారం టి.నరసాపురం శివాలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దారబోయిన లక్ష్మీ వెంకటేశ్వరరావు, దేవరపల్లి ముత్తయ్య మక్కిన వెంకట గోపాలరావు, తుమ్మూరి శ్రీనివాసరెడ్డి, మక్కిన వెంకట గోపాలరావు, సర్పంచ్‌లు సునంద, జల్లా మూర్తి, ఎంపీటీసీలు నార్లపాటి వెంకటరావు,అ ర్జా బాలయ్య, రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయలేకే..

కామవరపుకోట: కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక లడ్డూ రాజకీయాన్ని తెరమీదకు తెచ్చారని వైఎస్సార్‌సీపీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌చార్జి కంభం విజయరాజు అన్నారు. శనివారం స్థానిక శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో మండల వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు మిడతా రమేష్ బాబు, నానాది సాగర్, జెడ్పీటీసీ కడిమి రమేష్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకురాలు కేసరి సరితరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, నేతలు పాల్గొన్నారు.

తిరుమల లడ్డూపై దుష్ప్రచారం తగదు

కుక్కునూరు: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు గడుస్తున్న ఇంతవరకు వారు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం చేయడంలో విఫలం కావడంతో తోనే ప్రజల దృష్టిని మళ్లించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా తిరుమల లడ్డూపై దుష్ప్రచారానికి పూనుకున్నారని, ఇది సరికాదని వైఎస్సార్‌సీపీ నాయకులు హితవు పలికారు. శనివారం కుక్కునూరు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పలు ఆలయాల్లో పాప ప్రక్షాళన పూజలు నిర్వహించారు. వైస్ ఎంపీపీలు తాండ్ర రాజేష్, గాడిద రామచంద్రం, ఎంపీపీ కుండ సూర్యనారాయణ, నాయకులు రావు వినోద్, మాదిరాజు వెంకన్న బాబు, కుచ్చర్లపాటి కృష్ణంరాజు, రాయి రవి, నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం రూరల్: పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే దేవుడిని అడ్డం పెట్టుకుని వైఎస్సార్‌సీపీని చంద్రబాబు విమర్శిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ అన్నారు. శనివారం స్థానిక షిర్డీ సాయిబాబాబ ఆలయంలో చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సుంకర అంజిబాబు, దత్తి రాంబాబు, పాడుం శ్యామ్, సిగ్గన వెంకటరత్నం, ఈర్నాల జాన్‌బాబు, అక్కాబత్తుల రాజు, పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

గోవిందా.. రాష్ట్రాన్ని కాపాడు స్వామీ..



ద్వారకాతిరుమల: శ్రీవారి పాదుకా మండపం వద్ద స్వామివారిని వేడుకుంటున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ద్వారకాతిరుమల: చంద్రబాబు పాపాల నుంచి రాష్ట్రాన్ని కాపాడు స్వామీ.. అంటూ ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం పూజలు నిర్వహించారు. ముందుగా ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు, మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, సీనియర్ నేత పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు స్వామివారి పాదుకా మండపం వద్దకు చేరుకున్నారు. అక్కడ వారంతా స్వామివారికి పూజలు నిర్వహించి, కొబ్బరికాయలను కొట్టారు. ఆ తరువాత మెట్లపై కర్పూరం వెలిగిస్తూ ఆలయానికి చేరుకుని, స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం రాజబాబు మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ చేయని మత రాజకీయాలను టీడీపీ చేస్తోందన్నారు. తిరుమల లడ్డూ పాపం ముమ్మాటికి చంద్రబాబుదేనని ధ్వజమెత్తారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఇది మంచి ప్రభుత్వం కాదని.. ముంచే ప్రభుత్వమని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడికి సద్బుద్ధి ప్రసాదించమని ఆ చినవెంకన్నను వేడుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, ఉక్కుర్తి వెంకట్రావు, దూలపల్లి ప్రసాద్, యాచమనేని నాగేశ్వరరావు, చెలికాని బుల్లియ్య, బసివిరెడ్డి వెంకట్రామయ్య, దాసరి రాంబాబు, పెద్దిన దిలీప్, బాలం వెంకటేశ్వరరావు, నల్లంటి రామారావు, మానుకొండ కన్నయ్య, దొప్పసాని రాంబాబు, భోగరాజు సాయికృష్ణ, గుర్రాల లక్ష్మణ్, ఆకుర్తి సత్యన్నారాయణ, బండారు కాశీ, చవల రమేష్ తదితరులున్నారు.



బుట్టాయగూడెం: తలనీలాలు సమర్పించిన వైఎస్సార్ సీపీ నేతలు సుధాకర్, దుర్గారావు



చింతలపూడి: ఆంజనేయస్వామి ఆలయంలో పాప ప్రక్షాళన పూజలకు హాజరైన వైఎస్సార్ సీపీ నేతలు



చింతలపూడి: ప్రగడవరంలో వేంకటేశ్వరస్వామి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



జంగారెడ్డిగూడెం: గోకుల తిరుమల పారిజాతగిరికి పాదయాత్ర చేస్తున్న కంభం విజయరాజు, చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి తదితరులు



టి.నరసాపురం: శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్సార్‌సీపీ మండల నాయకులు



కామవరపుకోట: శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కంభం విజయరాజు, నేతలు



కుక్కునూరు: రామాలయంలో పూజలు నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



పోలవరం: షిర్డీ సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

జంగారెడ్డిగూడెం: దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉరికంబమెక్కిన ధృవతార షహీద్ సర్దార్ భగత్ సింగ్ అని సీపీఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు అన్నారు. భగత్ సింగ్ 117 జయంతి కార్యక్రమాన్ని శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ, ఏఐవైఎఫ్, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేట రోడ్డులోని భగత్ సింగ్ విగ్రహానికి అఖిల భారత యువజన సమాఖ్య మండల కార్యదర్శి తాళ్లూరి నాగరాజు, బొడ్డు భార్గవ్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కూనసాముల విగ్నేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కామవరపుకోట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.




భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

చింతలపూడి: భగత్ సింగ్ స్ఫూర్తితో దేశంలోని నిరుద్యోగ సమస్యపై పోరాడాలని అఖిలభారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు పిలుపునిచ్చారు స్థానిక సీపీఐ కార్యాలయంలో భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు

వసతి గృహం ఆకస్మిక తనిఖీ

కామవరపుకోట: మండలంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర, బాలికల, వసతి గృహాలను చింతలపూడి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ అథారిటీ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సీహెచ్ మధుబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, రిజిస్టర్లను తనిఖీ చేశారు. వంట గదులను పరిశీలించి, విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలను రుచి చూశారు. బాలుర వసతిగృహం పాత భవన స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించాలని, ఆర్వో ప్లాంట్ ఏర్పాటుచేసి మంచినీరు అందించాలని, బాలికల వసతి గృహంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని హాస్టల్ విద్యార్థులు జడ్జికి విన్నవించారు. అనంతరం ఆడమిల్లి డిగ్రీ కళాశాలలోని బాలికల వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు.



బాలికల వసతి గృహంలో ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న సివిల్ జడ్జి సీహెచ్ మధుబాబు

మెనూ ప్రకారం ఆహారాన్ని అందించడం లేదని, హాస్టల్ చుట్టూ ప్రహరీ నిర్మించాలని, సరైన మంచినీరు సదుపాయం లేదని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, బాలికలు జడ్జి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలు పరిష్కరించే దిశగా ఉన్నత అధికారులకు నివేదిస్తానని ఆయన తెలిపారు.

స్పేస్ ఆన్ వీల్స్ సందర్శనకు అనూహ్య స్పందన

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ వారి స్పేస్ ఆన్ వీల్స్ బస్సు ప్రదర్శనకు అనూహ్య స్పందన లభించింది. ఎంఈవో రాములు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన దాదాపు 5 వేల మంది విద్యార్థులు ఈ ప్రదర్శనను సందర్శించినట్లు హెచ్ఎం కేఎస్‌వీ లోవ కుమారి తెలిపారు. స్పేస్ ఆన్ వీల్స్ వాహనమునందు గల చంద్రయాన్ 1, 2, 3 మిషన్, మంగల్యాన్, ఆదిత్య ఎల్1 మిషన్, శ్రీహరికోటలో గల సాటిలైట్ లాంచ్ ప్యాడ్ మోడల్, ఇండియన్ రీజినల్ నావిగేషన్ సాటిలైట్ సిస్టం, వాతావరణంలో వచ్చే వివిధ మార్పులు, తుపానులు మొదలైనవి ముందుగా తెలుసుకునే రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ సిస్టం, టెలి కమ్యూనికేషన్ వ్యవస్థకు వాడే ఇండియన్ శాటిలైట్ కమ్యూనికేషన్ సిస్టం వంటి నమూనాలను విద్యార్థులు చూసి శాటిలైట్ సిస్టం గురించి ప్రాథమిక అవగాహన పొందినట్లు తెలిపారు.

డ్రాయింగ్ టీచర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

బుట్టాయగూడెం: బుట్టాయగూడెం సమీపంలోని బూసరాజుపల్లిలో ఉన్న గురుకుల కళాశాల విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన డ్రాయింగ్ టీచర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ చలపతిరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కుర్సం దుర్గారావు, తెల్లం రామకృష్ణ, తెల్లం లక్ష్మణరావు, కారం రాఘవ మాట్లాడుతూ నిందితుడిపై కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఐటీడీఏ డీడీపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాల ఆవరణలో ఉన్న సిబ్బంది పిల్లలు, యువకులు క్యాంపస్‌లో ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా సంక్షేమ వసతిగృహాల్లో అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు, జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా

టి.నరసాపురం: కలపలోడుతో వెళుతున్న ట్రాక్టర్ శనివారం బొర్రంపాలెంలో బోల్తాపడింది. గ్రామంలోని ప్రధాన రహదారిలో ఉన్న గొయ్యిని తప్పించబోయి ట్రాక్టర్ అదుపు తప్పి తిరగబడింది. అదృష్టవశాత్తూ ఎవరికీ ఏమి కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. రహదారిలోని గోతులను పూడాల్సిని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

రెండోరోజు పవిత్రోత్సవాలు

జంగారెడ్డిగూడెం: పారిజాతగిరిలో శనివారం రెండవ రోజు పవిత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అర్చకులు నల్లూరి రవి కుమార్, ఆచార్యులు ఋషికేశ్ ఆచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించారు.